## క్లుప్తంగా

### నేడు నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

కల్వకుర్తి: మండలంలోని తాండ్ర ప్రభుత్వ పాఠశాల మైదానంలో బుధవారం సీనియర్ మహిళ, పురుషుల నెట్‌బాల్ టోర్నీకి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు నెట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనంద్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి మెమో, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకురావాలని కోరారు. ఉదయం 10 గంటలలోపు హాజరుకావాలని మిగతా వివరాలకు సెల్: 6305122206, 9705467672 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

### ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్టలో శ్రావణ మాసం పురస్కరించుకొని మంగళవారం అభయాంజనేయస్వామికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆకుపూజ, సిందూరలేపనం వంటి పూజలు చేశారు. అనంతరం మంగళహారతి నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

### అంగన్‌వాడీ కేంద్రం ఎంపీడీఓ సందర్శన

చారకొండ: మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఎంపీడీఓ జయసుధ ఆకస్మికంగా సందర్శించారు. చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. చిన్నారులకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. అనంతరం గ్రామాల్లో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని పంచాయతీ కార్యదర్శులకు కోరారు. ఆమె వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

### నేటి నుంచి శ్రీకృష్ణాష్టమి వేడుకలు

చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రా దేవస్థానంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తునట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈఓ రఘు మంగళవారం ప్రకటనలో తెలిపారు. 6వ తేదీ కృష్ణుడి జన్మదిన ఉత్సవాలు, 7న ఉట్లు కొట్టుట, 8న శివాలయం, పోచమ్మ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### ఏకగ్రీవ ఎన్నిక

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సింగోటంలో సర్పంచ్ మండ్ల కృష్ణయ్య అధ్యక్షతన వాల్మీకి బోయ గ్రామ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండ్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రెడ్డి చిట్టిబాబు, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, కోశాధికారి శ్రీను, సలహాదారులుగా పరశురాముడు, బాలకృష్ణ, మండ్ల లింగంలు ఎన్నికయ్యారు.

### ఘనంగా వనమహోత్సవం



అచ్చంపేట రూరల్: పట్టణంలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సీతారాలగుట్ట వద్ద మంగళవారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ, కోలాటాలు వేశారు. మొక్కలు నాటారు. అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, కిషోర్, సత్యానారాయణ, సుధాకర్, నిర్మల, శ్రావణి, సరిత, రమేష్, పర్వతాలు, రమేష్, సాయిబాబు, సైదులు, సంతోష్, వెంకట్ పాల్గొన్నారు.

### హనుమంత్ రెడ్డి నియామకంపై హర్షం

అమ్రాబాద్: మండలంలోని ఉడిమిళ్ల గ్రామానికి చెందిన హనుమంత్‌రెడ్డి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వెల్ఫేర్ ఫండ్ కమిటీ సభ్యుడిగా నియామితులయ్యారు. ఈ సందర్భంగా అచ్చంపేట బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

### సమస్యలు పరిష్కరించాలని వినతి

వెల్దండ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మాసమ్మ, మెర్లిన్, శివలీల, లక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

### ఓటు నమోదుపై అవగాహన

కందనూలు: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం 'స్వీప్ టీం' ఆధ్వర్యంలో ఓటు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఓటు ప్రాధాన్యతను వివరించారు. యాప్‌లో వివరాలు ఎలా నమోదు చేసుకోవాలో తెలిపారు. ఓటర్ నమోదు ప్రక్రియ వచ్చేనెల 19వ తేదీ వరకు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లలిత, డీటీ కిరణ్, జిల్లా స్వీప్ టీం సభ్యులు, అధికారులు ఉన్నారు.



కొల్లాపూర్‌లో



బల్మూర్‌లో



వెల్దండలో

# గురువే నమః



కల్వకుర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



పెంట్లవెల్లిలో



తాడూరు మండలం అంతారంలో



అమ్రాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

కొల్లాపూర్: పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీవాణి విద్యానిలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు రంగినేని జగదీశ్వరుడు పూలమాల వేసి నివాళి అర్పించారు. పట్టణంలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో వార్డెన్‌ను సన్మానించారు. ఎమ్మార్పీ కార్యాలయం వద్ద సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అచ్చంపేట రూరల్: లయన్స్‌క్లబ్, క్లాస్‌మేట్‌క్లబ్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు హాజరయ్యారు.

కల్వకుర్తి టౌన్: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాల్పడేది ఉపాధ్యాయుల మాత్రమేనని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అన్నారు. కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు.

బిజినేపల్లి: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.

అమ్రాబాద్: మండల కేంద్రమైన అమ్రాబాద్, పదరతో పాటు వివిధ గ్రామాల పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈఓ బాలకిషన్, ప్రిన్సిపాల్ సుధారాణి, పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జీవిత విశేషాలపై అవగాహన కల్పించారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, సావిత్రిబాయ్‌పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వెల్దండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

బల్మూర్: మండలంలోని పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఉప్పునుంతల: ఉప్పునుంతల మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాలతోపాటు మండలంలోని ఆయా పాఠశాలల్లో మంగళవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు.

లింగాల: మండలంలోని లింగాల, అంబట్‌పల్లి ఉన్నత పాఠశాలలతో పాటు ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలలో గురువులను సన్మానించారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సిద్ధార్థ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.



బిజినేపల్లి మండలం కారుకొండలో..



లింగాల మండలం అంబట్‌పల్లిలో..



ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



అచ్చంపేటలో చిన్నారులతో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

అచ్చంపేట రూరల్: సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందామని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుడి వేషధారణలు ఆకట్టుకున్నారు. ఉట్లు కొట్టి అలరించారు. శ్రీకృష్ణుడి చరిత్రను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. చిన్నారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని కొట్రగేట్ సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్‌లో మంగళవారం శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణా వేషధారణతో అలరించారు. సంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



వెల్దండలో ..

### రుణాలు సకాలంలో చెల్లించాలి



తెలకపల్లి: బ్యాంకులో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ పరమేశ్వర్ అన్నారు. మంగళవారం మండలంలోని కార్వంగ గ్రామీణా వికాస్ బ్యాంక్ సీబీఆర్‌ఎం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనితావ్యాపార వృద్ధి ద్వారా ప్రతి సంఘంలోని ప్రతి సభ్యురాలికు రూ.20 వేల చొప్పున మంజూరు చేస్తామన్నారు. బ్యాంక్ పరిధిలో 110 సంఘాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్, శ్రీనివాస్, సుజాత, రాములు, నారాయణమ్మ, శ్వేత, రేణుక, ఉమ తదితరులు పాల్గొన్నారు.

### మట్టి గణపతులను పూజిద్దాం



పెద్దకొత్తపల్లి: వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని వాతావరణ కాలుష్య నివారణకు సహకరించాలని ఎన్‌జీసీ కోఆర్డినేటర్ రాజశేఖర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర కాలుష్య నివారణ మండలి నేషనల్ గ్రీన్ ట్రాప్స్ జిల్లా శాఖ నిర్వహించిన మట్టి గణపతుల అవగాహన కార్యక్రమం వెనచర్ల ఉన్నత పాఠశాలలో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మట్టి గణపతుల తయారీపై పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, సర్పంచ్ రాధ, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, సింగిల్‌విండో డైరెక్టర్ బాలస్వామి, పాఠశాల చైర్మన్ చిరంజీవి, తిరుపతయ్యగౌడ్, పుల్లయ్య పాల్గొన్నారు.

### దేవాలయ నిర్మాణ పనులు పరిశీలన



పెద్దకొత్తపల్లి: మండలంలోని నాయనోనిపల్లి మైసమ్మ దేవాలయ నిర్మాణ పనులను దేవాదాయ శాఖ డీఈ వేమూరి శ్రీనివాస్‌శర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణం పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట ఏఈ బాలయ్య, ఈఓ రంగారావు, గణేష్‌రావు, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

### బీసీలు పథకాలకే పరిమితమా?

నాగర్‌కర్నూల్‌రూరల్: రాజకీయ పార్టీలు బీసీలను పథకాలకే పరిమితం చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం పాలమూరు జిల్లా అధ్యక్షుడు తాళ్ల నిరంజన్ ఆరోపించారు. మంగళవారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ చేసిన మాదిరిగానే బీసీల డిక్లరేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్చర్ల, మక్తల్, నారాయణపేట, దేవరకద్రతోపాటు మరికొన్ని స్థానాలను బీసీలకు కేటాయించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలు బీఆర్‌ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో నాయకులు నిరంజన్‌యాదవ్, శ్రీనివాసులు, శ్రీను, నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన

కోడేరు: మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ్మా మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వెంటనే ఉపసహరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఈశ్వర్, రమేష్, రవి, మాజీ ఉపసర్పంచ్ కాటం లక్ష్మయ్య, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

### వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

కొల్లాపూర్: వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు పట్టణంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావును కలిశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి మాదిగ, నాయకులు సంపంగి మద్దిలేటి, పుట్టపాగ రాము, వడ్డెమాన్ రాములు, సులిగిరి శ్రీనివాసులు, బచ్చలకూర లక్ష్మణ్ తదితరులున్నారు.

### అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం

అచ్చంపేట రూరల్: ప్రతిపక్ష నాయకులు తనపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని 2,3,4వ వార్డులలో రూ. 1.70కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా వార్డులలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. తప్పుడు ప్రచారం చేసే వారిని బీఆర్‌ఎస్ కార్యకర్తలు నిలదీయాలన్నారు. దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, వైస్ చైర్‌పర్సన్ శైలజారెడ్డి, కౌన్సిలర్లు సుంకరి నిర్మల, గోపాల్‌నాయక్, అమీనోద్దీన్, రహమత్, రమాకాంత్, సురేష్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక



కోడేరు: మండలంలోని బాడిగదిన్నె తండాకు చెందిన 30మంది వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

# ఆశవర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి



పెద్దముద్దునూర్‌లో మాట్లాడుతున్న రామయ్య

నాగర్‌కర్నూల్‌రూరల్: ఆశవర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దముద్దునూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వేతన జీఓలను తుంగలో తొక్కి కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆశలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

తాడూరు: ఆశవర్కర్లకు కనీసం వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న డిమాండ్ చేశాడు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఎదుట తెలంగాణ ఆశవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆశవర్కర్లకు రూ.13 వేలు వేతనం ఇస్తుంటే ధనిక రాష్ట్రం తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అనంతరం వైద్య సిబ్బందికి సారమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశవర్కర్‌లు సుజాత, ఇంద్ర, నిర్మల, యాదమ్మ, అరుణ పాల్గొన్నారు.

### విద్యుత్‌షాక్‌తో గొర్రెలు మృతి

తెలకపల్లి: మండలంలోని చిన్నముద్దునూర్‌లో విద్యుత్‌షాక్‌తో రెండు గొర్రెలు మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నూనె చంద్రయ్యకు సంబంధించిన రెండు గొర్రెలు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి.

రెండు పాడి గేదెలు ..

లింగాల: లింగాల శివారులోని రంగ సముద్రం సమీపంలో విద్యుత్‌షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. కావేటి రాములుకు చెందిన పాడి గేదెలు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు బోరు మోటార్ విద్యుత్ తీగలకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ రూ. 2 లక్షలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

### అవకాశాలను అందిపుచ్చుకోవాలి

బిజినేపల్లి: అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రిన్సిపాల్ ఆనంద్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పాలెంలో జూనియర్ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ మార్కులు సాధించవచ్చన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులను సన్మానించారు. మదన్‌మోహన్‌రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కృష్ణాగౌడ్, ఎండీ గౌస్, సుప్రజాత, వెంకటయ్య, పద్మజ, వినోద్, రామకృష్ణ, గోపి పాల్గొన్నారు.

### సమ్మె నోటీసు అందజేత

పెద్దకొత్తపల్లి: ఈ నెల 11వ తేదీ నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు మంగళవారం ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దశరథం తహసీల్దార్ యూసూఫ్అలీకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో అలివేల, ఖాజాబీన్, శైలం పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు



కల్వకుర్తి మండలం సుభానగర్‌లో



చారకొండ మండలం జూపల్లిలో

కల్వకుర్తిరూరల్: పట్టణంలో పోచమ్మ బోనాల ఉత్సవాలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా పలు కాలనీలలో మామిడి తోరణాలు కట్టారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. డప్పువాయిద్యాలు, పోతురాజుల విన్యాసాల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా దేవాలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలోని కోటమైసమ్మ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పోచమ్మ బోనాల వేడుకలను నిర్వహించారు. బోనాలు గొర్రె పొటేళ్లు, కోళ్లతో ఊరేగింపు అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి, రఘువర్ధన్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, జగదీశ్వర్‌రావు, మేస్త్రీ కుర్మయ్య, యాపచెట్టు లాలు, తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండలంలోని జూపల్లిలో మంగళవారం గెల్వలాంబ మాత బోనాలను వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోనాలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లారు. గెల్వలాంబ దేవాలయం చేరుకోని నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

అమ్రాబాద్: మండలం తిర్మలాపూర్(బీకే)లో రేణుకా ఎల్లమ్మదేవి బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

బల్మూర్: మండలంలోని అనంతవరంలో పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి కుటుంబసభ్యులను చల్లంగా చూడాలని వేడుకున్నారు.

### రాష్ట్రంలో బీజేపీదే అధికారం



తాడూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి అధికారం చేపడుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి దీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని పల్లెపల్లెకు బీజేపీ, ఇంటింటా దిలీపాచారి కార్యక్రమాన్ని పొల్మూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసని సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటనారాయణ, ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

### ఎంపీడీఓకు వినతి

కల్వకుర్తిరూరల్: పంచాయతీ కార్మికులపై ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు వేధింపులకు గురిచేస్తున్నారని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం ఎంపీడీఓ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు, మహేష్, శంకర్, అర్జున్, వెంకటమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్లు జలమయం

పెంట్లవెల్లి: భారీ వర్షం కారణంగా మండలంలోని కొండూరు. మాధవస్వామినగర్, మంచాలకట్ట తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులపై గుంతలు ఏర్పడ్డాయి. లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పనులు వాయిదా వేసుకున్నారు.



### ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపు ప్రారంభం




దరఖాస్తులను స్వీకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాలలో మంగళవారం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపును యువజన కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, నిజాముద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పదో తరగతి మెమో, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను జత చేసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జంగయ్యగౌడ్, అంజారెడ్డి, గణేష్, యాదయ్య, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

వెల్దండ: మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.